గ్రామాల్లో ట్రైనీ కలెక్టర్ పర్యటన

తిర్మన్‌పల్లిలో డ్వాక్రా మహిళలతో ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి

సారంగాపూర్, ఫిబ్రవరి 28 : మండలంలోని గుండారం, తిర్మన్‌పల్లిలో ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి పర్యటించారు. ఆయా గ్రామాల్లో జీపీ రికార్డులను పరిశీలించారు. డీఎల్పీవో శ్రీనివాస్, ఎంపీవో మధురిమ జీపీ రికార్డులకు సంబంధించిన వివరాలను వివరించారు. నర్సరీ, పల్లె ప్రకృతివనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం డ్వాక్రా మహిళలతో సమావేశమై ప్రభుత్వం అందజేస్తున్న రుణాలు, వ్యాపారాల యూనిట్లు తదితర వివరాలను ఐకేపీ ఏపీఎం మహేశ్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా శంకర్

ఇందల్వాయి, ఫిబ్రవరి 28 : ఇందల్వాయి పీహెచ్‌సీలో ఆరోగ్య విస్తీర్ణాధికారిగా పనిచేస్తున్న వై. శంకర్ తెలంగాణ ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం (ఐఎన్‌టీయూసీ) -3194 రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. యాదాద్రి జిల్లాలో మంగళవారం నిర్వహించిన సంఘం 55వ రాష్ట్ర మహాసభల్లో ఆయనతో పాటు రాష్ట్రప్రధాన కార్యదర్శిగా బొందుగుల వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్యాంసుందర్‌ను ఎన్నుకున్నారు. శంకర్‌కు పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

నేడు పార్వతీ రాజరాజేశ్వర కల్యాణం

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 28 : నగరంలోని కోటగల్లీలో ఉన్న మార్కండేయ ఆలయంలో శిఖర, ప్రాణప్రతిష్ఠాపనోత్సవాలు నేడు (గురువారం) సంపూర్ణమవుతాయని పద్మశాలీ సంఘ ప్రతినిధులు తెలిపారు. గురువారం పార్వతీ రాజరాజేశ్వర శాంతి కల్యాణం, అన్నదానం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నామని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

బీఐఎస్‌పై అవగాహన కలిగి ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

కంఠేశ్వర్, ఫిబ్రవరి 28 : మనం వినియోగించే వస్తువుల నాణ్యత, ప్రామాణికతను నిర్ధారించే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్)పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో బీఐఎస్ పనితీరుపై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. వస్తువుల నాణ్యతను ఎలా గుర్తించాలి, నకిలీ వస్తువులను గుర్తిస్తే ఎవరికి ఫిర్యాదు చేయాలి తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులకు అవగాహన కల్పించారు. హైదరాబాద్ నుంచి బీఎస్ఐ సంస్థ సైంటిస్ట్ సరిత హాజరై బీఐఎస్ పనితీరును వివరించడంతోపాటు అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. బీఐఎస్ కేర్ యాప్‌ను వినియోగదారులు డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఈ యాప్‌ద్వారా ఐఎస్ఐ మార్క్ కలిగిన ఉత్పత్తుల ప్రామాణికత, గడువు, లైసెన్స్‌దారుని వివరాలు తదితర వాటిపై తెలుసుకోవచ్చని తెలిపారు.

మూగజీవాల సంక్షేమానికి కృషి చేయాలి

మూగజీవాలతో ప్రతిఒక్కరూ ప్రేమపూర్వకంగా వ్యవహరిస్తూ వాటి సంక్షేమానికి తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ సూచించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ నేతృత్వంలో జిల్లా జంతు సంక్షేమ కమిటీ ప్రతినిధులు, పశువైద్య అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జంతువుల సంరక్షణ కోసం చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. జంతు ప్రేమికుల సంరక్షణ కోసం జిల్లా కమిటీ విరాళాలు అందించాలని, దాతలు పశుసంవర్ధకశాఖ కార్యాలయ అధికారులను సంప్రదించాలని అన్నారు. పలు ప్రాంతాల్లో కుక్కల బెడద ఉందని, కుక్కల సంతతిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పశువులను రోడ్లపై వదలకూడదని హితవు పలికారు.

జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జగన్నాథాచారి, సహాయ సంచాలకులు డాక్టర్ బాలిక్ అహ్మద్, డాక్టర్ బసవారెడ్డి, జిల్లా జంతు సంక్షేమ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ

విద్యార్థినులకు సైకిళ్లను అందజేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 28 : జిల్లా కేంద్రంలోని బర్కత్‌పురలో ఉన్న కార్యాలయంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకు సైకిళ్లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్, వెల్‌డన్ సంస్థ సహకారంతో గ్రామాల్లోని దూర ప్రాంతాలకు వెళ్లే అయిలాపూర్, ముబారక్‌నగర్‌కు చెందిన విద్యార్థినులకు సైకిళ్లు అందజేశామని తెలిపారు. ముఖ్యఅతిథిగా క్లబ్ మాజీ అధ్యక్షుడు డి.నర్సింహారెడ్డి విద్యార్థులకు సైకిళ్లను అందజేసి, బాగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో స్కూల్‌లో హంగామా

- **నిందితుడికి నాలుగు రోజుల జైలుశిక్ష**

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 28 : జిల్లాకేంద్రంలోని రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉండే ఓ యువకుడు మద్యం మత్తులో పాఠశాలలోకి ప్రవేశించి హంగామా సృష్టించాడు. ఉపాధ్యాయులు చేసిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపర్చగా.. నిందితుడికి నాలుగు రోజులపాటు జైలు శిక్ష విధించారు. రూరల్ ఎస్సై మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక చంద్రశేఖర్ కాలనీకి చెందిన తెల్లవోళ్ల నరేంద్ర అనే యువకుడు ఈనెల 27వ తేదీన నగరంలోని చంద్రశేఖర్‌కాలనీ సమీపంలో ఉండే కుమ్మరిగల్లీలోని ఓ పాఠశాలలోకి ప్రవేశించి.. మద్యం మత్తులో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులను బూతులు తిట్టాడు. ఉపాధ్యాయులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అతడిపై కేసు నమోదు చేశారు. సదరు నిందితుడిని బుధవారం కోర్టులో హాజరుపర్చగా.. నాలుగు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు వెల్లడించారు.

నగరంలోని బస్వాగార్డెన్‌లో తైక్వాండో శిక్షణ పూర్తిచేసుకున్న 50 మంది విద్యార్థులకు వివిధ రకాల బెల్ట్‌లు, సర్టిఫికెట్లను బుధవారం అందజేశారు. తైక్వాండో అసోసియేషన్, జేసీఐ -ఇందూర్ ప్రతినిధులు వీటిని అందజేశారు.

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 28

పీజీ పరీక్షల్లో ఒకరి డిబార్

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 28 : తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో పీజీ పీజీ మొదటి సెమిస్టర్, ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెట్ కోర్సుల 7వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. నాలుగో రోజు బుధవారం ఉదయం 1,911 మంది విద్యార్థులకు 1793 మంది హాజరైనట్లు ఆడిట్ సెల్ డైరెక్టర్ గంట చంద్రశేఖర్ తెలిపారు. ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాస్ కాపీయింగ్‌కు పాల్పడిన ఒకరిని డిబార్ చేసినట్లు విశ్వవిద్యాలయ అధికారులు వెల్లడించారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

సారంగాపూర్, ఫిబ్రవరి 28 : మండలంలోని మల్కాపూర్(ఏ) గ్రామంలో శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సుప్రభాత సేవ, ధ్వజారోహణం, ప్రత్యేక పూజలను బుధవారం నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం స్వామివారి కల్యాణం నిర్వహించనున్నట్లు వీడీసీ సభ్యులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

తైబజార్ వేలం

వర్ని, ఫిబ్రవరి 28 : మండలంలోని సత్యనారాయణపురం గ్రామ పంచాయతీలో తైబజార్ వేలాన్ని ఎంపీడీవో వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. వార సంతను రూ. 7.19 లక్షలకు రుద్రూరుకు చెందిన శ్రీనివాస్ గౌడ్ దక్కించుకున్నారు. రోజూ వారి సంతను రూ.2.66 లక్షలకు సత్యనారాయణపురం గ్రామానికి చెందిన అప్పారావు దక్కించుకున్నారు.

పంటల పరిశీలన

ధర్పల్లి, ఫిబ్రవరి 28 : మండలంలోని పలు గ్రామాల్లోని వరి పంటలను జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ బుధవారం పరిశీలించారు. సిబ్బంది నమోదు చేసిన పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి ప్రవీణ్, అధికారి మనోజ్ ఉన్నారు.

నగరంలో నేడు ట్రాఫిక్ మళ్లింపు

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 28 : జిల్లాకేంద్రానికి నేడు (గురువారం) కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపడుతున్నట్లు పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయసంకల్ప బస్సు యాత్ర ముగింపు సభను పాత కలెక్టరేట్ మైదానంలో నిర్వహించనున్న నేపథ్యంలో కేంద్రంలో ట్రాఫిక్ ఆంక్షలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

సభ సమయంలో బోధన్ నుంచి నగరానికి వచ్చే వాహనాలను అర్సాపల్లి రైల్వే గేటు మీదుగా కొత్త కలెక్టరేట్ వైపు, మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి వచ్చే బస్సులు తిలక్ గార్డెన్ చౌరస్తా, రైల్వేస్టేషన్ మీదుగా ధర్నాచౌక్ జంక్షన్ వైపు, పూలాంగ్ వైపు నుంచి వచ్చే వాహనాలను జిల్లా కోర్టు చౌరస్తా నుంచి ధర్నా చౌక్ 'టీ' జంక్షన్ నుంచి రైల్వేస్టేషన్, కంఠేశ్వర్ కమాన్ వైపు మళ్లించనున్నట్లు వివరించారు. సభ ముగిసిన అనంతరం ట్రాఫిక్ యథావిధిగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ మార్పును వాహనదారులు గమనించి, తమకు సహకరించాలని సీపీ కోరారు.

గుత్ప చివరి ఆయకట్టుకు సాగునీరందించాలి

- **రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి**

మాక్లూర్, ఫిబ్రవరి 28: గుత్ప లిఫ్ట్ నీరు చివరి ఆయకట్టు వరకూ చేరేలా చర్యలు చేపట్టాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సూచించారు. మండలంలోని గుత్ప గ్రామంలో లిఫ్ట్ కెనాల్ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. గుత్ప చివరి ఆయకట్టు జక్రాన్‌పల్లి మండలంలోని 12 గ్రామాలకు సాగునీరు రావడం లేదన్నారు. ఆగిపోయిన కెనాల్ మరమ్మతు పనులను జూన్ నాటికి పూర్తి చేయాలని ఇరిగేషన్ ఏఈని ఆదేశించారు.

మోర్తాడ్ మండలం పాలెం ప్రభుత్వ పాఠశాలలో ప్రయోగాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

సిరికొండ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ప్రిన్సిపాల్ సునీత

జాతీయ సైన్స్ దినోత్సవం

- **ఆకట్టుకున్న విద్యార్థుల ప్రయోగాలు..**

జిల్లాలోని అన్ని పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ గ్రహీత సీవీ రామన్ చిత్రపటాలకు నివాళులర్పించారు. పలు పాఠశాలల్లో విజ్ఞాన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు ఆకట్టుకోగా, ముఖ్య అతిథులు వాటిని తిలకించి అభినందించారు. నగరంలో స్నేహ సొసైటీలో నిర్వహించిన కార్యక్రమానికి జడ్పీచైర్మన్ విఠల్‌రావు ముఖ్యఅతిథి హాజరయ్యారు.

-నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఫిబ్రవరి 28

భీమ్‌గల్‌లోని సరస్వతీ విద్యామందిర్‌లో..

స్నేహ సొసైటీలో దివ్యాంగ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు

బోధన్ వీడీసీ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన నడిఊరు హనుమాన్ ఆలయం

ప్రాచీన మందిరానికి కొత్త రూపం

- **వీడీసీ ఆధ్వర్యంలో నూతన హనుమాన్ ఆలయ నిర్మాణం**
- **నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు**

బోధన్, ఫిబ్రవరి 28: పట్టణంలో నడిబొడ్డున చావిడి, దేశాయ్ గడీకి సమీపంలో ఉన్న అతి ప్రాచీన హనుమాన్ మందిరం శిథిలావస్థకు చేరడంతో దాని స్థానంలో కొత్త ఆలయాన్ని నిర్మించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బళ్లారి నుంచి రాతి శిలలను తెప్పించి ఆకర్షణీయంగా ఆలయాన్ని నిర్మించారు. నేటి (గురువారం) నుంచి మూడు రోజులపాటు ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు కొనసాగనున్నాయి. వేడుకలను జగద్గురు శంకరాచార్య హంపీ విరూపాక్ష విద్యారణ్య మహాసంస్థానం పీఠాధిపతి విద్యారణ్య భారతీస్వామి హాజరుకానున్నారు. ఈ మేరకు వీడీసీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

అందరి సహకారంతో నిర్మించాం..

పట్టణ ప్రజలు, పెద్దలు, దాతల సహకారంతో నడిఊరు హనుమాన్ ఆలయాన్ని నిర్మించాం. ఈ నెల 29 నుంచి మూడు రోజులపాటు స్థిర ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాం. విగ్రహ ప్రతిష్ఠాపనతో కార్యక్రమం ముగుస్తుంది. వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి. అన్నదానంతోపాటు భక్తులకు ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం.

-సింగం బాగారెడ్డి యాదవ్, బోధన్ వీడీసీ అధ్యక్షుడు

ఘనంగా విద్యార్థుల వీడ్కోలు సమావేశాలు

బోధన్ రూరల్/బాల్కొండ/రెంజల్, ఫిబ్రవరి 28: సాలూర మండల కేంద్రంలోని ప్రజ్ఞశ్రీ హైస్కూల్ 24వ వార్షికోత్సవంతోపాటు పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తహసీల్దార్ రమేశ్, ఏంఈవో నాగ్‌నాథ్ హాజరై విద్యార్థులకు విలువైన సూచనలు, సలహాలు అందజేశారు.

బాల్కొండ మదర్‌థెరిస్సా పాఠశాలలో వార్షికోత్సవంతోపాటు పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

రెంజల్ మండలంలోని కందకుర్తి, నీలా జడ్పీ హైస్కూళ్లలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఈవో గణేశ్‌రావు హాజరయ్యారు. గుండెపోటుతో మృతి చెందిన కందకుర్తి పాఠశాల హెచ్ఎం రహమాన్ సతీమణి ఫాతిమాకు స్కూల్ తరపున హెచ్ఎం అబ్దుల్‌కరీం మెమెంటోను బహూకరించారు.

రూ.23.50 కోట్లతో బోధన్ మున్సిపల్ బడ్జెట్

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మావతి

బోధన్, ఫిబ్రవరి 28: బోధన్ మున్సిపాలిటీకి 2024-25 సంవత్సరానికి గానూ రూ.23 కోట్ల 50 లక్షల 14 వేల అంచనాతో వార్షిక బడ్జెట్‌ను రూపొందించారు. చైర్‌పర్సన్ పద్మావతీ శరత్‌రెడ్డి అధ్యక్షత బుధవారం నిర్వహించిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో బడ్జెట్‌ను మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించింది. జనరల్ ఫండ్‌గా రూ.14 కోట్ల 25 లక్షల 14 వేలు వస్తాయని అంచనా వేశారు. ప్లాన్, నాన్‌ప్లాన్ నిధుల రూపంలో రూ.8.55 కోట్లు, డిపాజిట్లు, రుణాల కింద రూ. కోటీ 70 లక్షలు వస్తాయని బడ్జెట్‌లో చూపించారు. మొత్తం ఖర్చులు పోను వచ్చే ఏడాది మార్చి 31 నాటికి రూ.5 లక్షలు మిగులుతుందని అంచనా వేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, మేనేజర్ శివానందం, డీఈ శివానందం, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, SHAHEEN BEGUM, W/o. Syed Saleem, A/a: 44 years, Occ: House wife, R/o. H.No. 6-1-97/4, Sangameshwara Colony, Banswada, Kamareddy Dist. My Name has been mentioned SHAHEENA BEGUM instead of SABERA BEGUM, in pention papers, I hereby Change My Name as SABERA BEGUM instead of SHAHEENA BEGUM for all pension and all other purposes. NT-311645

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319447-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గజవాహనంపై శ్రీవారి ఊరేగింపు

అపురూప వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా స్వామివారిని బుధవారం గజవాహనంపై ఊరేగించారు. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అలయ కమిటీ అధ్వర్యంలో అన్నదానం ఏర్పాటుచేశారు. -మాక్లూర్, ఫిబ్రవరి 28

రిషితకు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న అదనపు కలెక్టర్

జిల్లాస్థాయి వ్యాసరచనలో ప్రతిభ

బాల్కొండ, ఫిబ్రవరి 28 : పశు వైద్య, సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని రిషిత ద్వితీయస్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్ తెలిపారు. ఆమెకు అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ బుధవారం ప్రశంసాపత్రంతోపాటు జ్ఞాపికను అందజేశారు.

ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ గంగాశంకర్

బోధన్ రూరల్, ఫిబ్రవరి 28: మండలంలోని పెంటాకలాన్ గ్రామంలో మనం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆర్ఎస్ కుమార్ సహకారంతో బుధవారం నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. ప్రతిమా ఫౌండేషన్, జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్, టాటా స్పైస్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగాశంకర్, వివిధ సంస్థల ప్రతినిధులు మాట్లాడారు. ఆయా సంస్థల ఆధ్వర్యంలో యువతకు ఉచిత శిక్షణతోపాటు ఉపాధి కల్పించనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమణ, హెచ్ఎం సుధాకర్, జీఎంఆర్ ఇన్‌చార్జి మహేశ్, టాటా స్కై రాజశేకర్, ప్రతిమ ఫౌండేషన్ కౌశిక్, గీతారెడ్డి, రేఖ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **టైలర్స్‌డే -** చందూర్, ఫిబ్రవరి 29 : మండలకేంద్రంలో ప్రపంచ టైలర్స్ డేను మేరు సంఘంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేరు సంఘ సభ్యులు నామ్‌దేవ్ మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- **సంకష్ట హర చతుర్థి -** సుభాష్‌నగర్, ఫిబ్రవరి 28 : సంకష్ట హర చతుర్థి సందర్భంగా నగరంలోని వినాయక ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. సిందూర గణపతి ఆలయం, శుభం కరోతి గణపతి ఆలయం, సార్వజనిక్ గణేశ్ ఆలయంలో పూజలు, అన్నదానాలు చేశారు.
- **ప్రత్యేక పూజలు -** నగరంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహా కుంభాభిషేకంలో భాగంగా యంత్రాలకు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని అర్చకులు వేలేటి గౌరీ శంకర్ శర్మ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.
- **కొనసాగుతున్న ఎంఎడ్ పరీక్షలు -** డిచ్‌పల్లి, ఫిబ్రవరి 28 : టీయూ పరిధిలో ఎంఎడ్ రెగ్యులర్ మూడో సెమిస్టర్ పరీక్షలు రెండో రోజు బుధవారం కొనసాగాయి. 36 మంది విద్యార్థులకు 35 మంది హాజరైనట్లు ఆడిట్ సెల్ డైరెక్టర్ గంట చంద్రశేఖర్ తెలిపారు.
- **క్రికెట్ టోర్నీ -** డిచ్‌పల్లి, ఫిబ్రవరి 28 : టీయూలో ఇంటర్ కాలేజీ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం మూడో రోజు కొనసాగింది. రిజిస్ట్రార్ యాదగిరి తెలంగాణ యూనివర్సిటీకి చెందిన జెర్సీలను విడుదల చేసి క్రీడాకాలకు అందజేశారు. సాందీపని డిగ్రీ కళాశాలతో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తలపడగా.. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల గెలుపొంది సెమిఫైనల్‌కు చేరినట్లు వర్సిటీ డైరెక్టర్ స్పోర్ట్స్ డాక్టర్ బాలకిషన్ తెలిపారు. మరో మ్యాచ్‌లో గిరిరాజ్ గవర్నమెంట్ కళాశాలతో యూనివర్సిటీ కళాశాల యూజీ టీం తలపడగా.. గిరిరాజ్ డిగ్రీ కళాశాల టీం గెలుపొంది సెమీఫైనల్‌కు చేరుకుందని తెలిపారు.
- **ఇంటి పన్నులు చెల్లించాలి -** కోటగిరి ఫిబ్రవరి 28 : ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎంపీవో మారుతి కోరారు. కోటగిరిలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో బుధవారం ఇంటి పన్ను వసూలు చేశారు.
- **చర్యలు తీసుకోవాలని వినతి -** రుద్రూర్, ఫిబ్రవరి 28 : మండలంలోని అక్బర్‌నగర్‌లో కాంగ్రెస్ జెండా రాడ్‌ను ధ్వంసం చేసి, జెండాను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆపార్టీ నాయకులు ఎస్సై మహేందర్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.
- **పీఏసీఎస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం -** డిచ్‌పల్లి, ఫిబ్రవరి 28 : ఖిల్లా డిచ్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ రాంచందర్‌గౌడ్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు.
- **సభ ఏర్పాట్ల పరిశీలన -** వినాయక్‌నగర్, ఫిబ్రవరి 28 : నగరంలోని పాత కలెక్టరేట్ మైదానంలో బీజేపీ విజయ సంకల్ప బస్సుయాత్ర బహిరంగ సభను గురువారం నిర్వహించనున్నారు. జాతీయ నాయకులు సభకు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పార్టీ నాయకులతో కలిసి బుధవారం పరిశీలించి పలు సూచనలు చేశారు.
- **నర్సరీ తనిఖీ -** కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 28 : మండలంలోని నాగాపూర్ గ్రామ నర్సరీని ఎంపీడీవో రాజా శ్రీనివాస్ తనిఖీ చేశారు. మొక్కల సంరక్షణ, నర్సరీ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జీపీ కార్యదర్శి సంధ్యారాణికి సూచించారు. అనంతరం జీపీ రికార్డులను పరిశీలించారు.
- **మహిళ ఆత్మహత్య -** బాల్కొండ, ఫిబ్రవరి 28 : మండల కేంద్రానికి చెందిన ధర్మాయి లావణ్య (32) బుధవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడింది. అత్తింటివారి వేధింపులు తాళలేక ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి అంబటి సాయన్న ఫిర్యాదు చేశాడని ఎస్సై గోపి తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.
- **సీసీ రోడ్డు పనులు ప్రారంభం-** మోర్తాడ్, ఫిబ్రవరి 28: దోన్‌పాల్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రత్యేకాధికారి, తహసీల్దార్ సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో రోడ్డు పనులను చేపట్టినట్లు తెలిపారు.
- **స